### దటీజ్ తెలంగాణ

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం పోలీసు ఉద్యోగాల్లో మహిళలకు 33.3శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నది. గడిచిన ఆరేండ్లలో టీఎస్ఎల్‌పీఆర్బీ ద్వారా 28,284 ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేయగా, ప్రస్తుతం 17,516 ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ తుది దశలో ఉన్నది.

సంక్షేమం



వ్యవసాయ పనుల్లో రైతులకు సాయంగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలోని 19,607 మంది రైతులకు ట్రాక్టర్లను ప్రభుత్వం పంపిణీ చేసింది. సమైక్య రాష్ట్రంలో బకాయిపడిన రూ.41 కోట్ల రవాణా పన్నును కూడా ప్రభుత్వం రద్దుచేసింది.

సన్న, చిన్నకారు రైతులకు

ప్రారంభం
2015

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జోరు మీదున్నది. జెట్ స్పీడ్‌తో కారు దూసుకెళ్తుండగా.. ప్రతిపక్షాలు బేజారవుతున్నాయి. అన్ని పార్టీల కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి, స్పష్టమైన మ్యానిఫెస్టోతో గులాబీ పార్టీ ప్రజల్లోకి వెళ్లగా.. పలు దఫాలుగా అభ్యర్థులను ఖరారు చేస్తూ.. రెబల్స్‌కు గాలం వేస్తూ కాంగ్రెస్, బీజేపీ చతికిలపడ్డాయి. అటు ప్రచారంలోనూ బీఆర్ఎస్‌కు ఎదురేలేకుండా పోయింది. స్వయంగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కదనరంగంలోకి దిగారు. ఇప్పటికే సగం తెలంగాణను ఆయన చుట్టేశారు. తన ప్రసంగాలతో అభ్యర్థులకు గెలుపుపై ధీమా ఇస్తూ గులాబీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు.

- హైదరాబాద్,
(నమస్తే తెలంగాణ)




# కారు జోరు

## మూడు నెలల క్రితమే అభ్యర్థుల ప్రకటన

**ప్రచారంలోనూ జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్న బీఆర్ఎస్**

**సీఎం కేసీఆర్ సుడిగాలి పర్యటనలు**

**అంతర్గత కుమ్ములాటలతో ప్రతిపక్షాలు బేజారు**

### బీఆర్ఎస్.. జెట్‌స్పీడ్

టికెట్ దక్కలేదని రెబల్స్‌గా నామినేషన్లు దాఖలు చేసిన గులాబీ నేతల్లో చాలామంది ఉపసంహరించుకున్నారు. బరిలో నిలిచిన అభ్యర్థులపై స్పష్టత వచ్చింది. దీంతో ఎన్నికల ప్రచారం మరింత జోరందుకున్నది. తిరుగుబాట్లు, అలకలు, అసమ్మతి సెగలు కాంగ్రెస్‌ను ఇంకా వీడటం లేదు. బీజేపీ పార్టీ మరింత వెనుకబడిపోయింది. అభ్యర్థులు దొరక్క నానా కష్టాలు పడ్డ కమలం ఆంధ్రా పార్టీ జనసేనకు కొన్ని సీట్లు అంటగట్టింది. కాంగ్రెస్ దశల వారీగా డిక్లరేషన్ల పేరుతో మ్యానిఫెస్టోను విడుదల చేయగా.. బీజేపీ మ్యానిఫెస్టో ముచ్చటే వినిపించడం లేదు.

### బీఆర్ఎస్‌కు ప్రజా ఆశీర్వాదం

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ రెండో విడత ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రజా ఆశీర్వాద సభలకు స్వచ్ఛందంగా తరలివస్తున్నారు. తన పాలనలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రసంగాల్లో వివరిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కీలక నేత హరీశ్‌రావు పార్టీ అధినేతకు సమాంతరంగా రాష్ట్రమంతా సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. అభ్యర్థులు, శ్రేణులు అలుపెరుగకుండా సాగిస్తున్న విస్తృత ప్రచారంతో రాష్ట్రమంతా గులాబీ గుబాళిస్తున్నది.


### కాంగ్రెస్‌లో తిరుగుబాటు.. బీజేపీ నేతలు పోటీకి దూరం

సిట్టింగ్ ఎమ్మెల్యేలందరికీ తిరిగి టికెట్లు ఇవ్వడం బీఆర్ఎస్‌లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని, దానిని సానుకూలంగా మలుచు కోవాలని కాంగ్రెస్, బీజేపీ భావించగా.. వారి అంచనాలు తారుమారు అయ్యాయి. మరోవైపు కాంగ్రెస్, బీజేపీలో అభ్యర్థుల ఎంపిక గొడవలు తారస్థాయికి చేరుకొన్నాయి. పార్టీ టికెట్లు అమ్ముకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ కీలక నేతలు ఆ పార్టీని వీడారు. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, సీనియర్ నేతలు నాగం జనార్దన్‌రెడ్డి, పీ విష్ణువర్ధన్ రెడ్డి, సంగిశెట్టి జగదీశ్వర్, కురవ విజయకుమార్, మానవతారాయ్, గాలి విజయకుమార్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. టికెట్ ఆశించి భంగపడిన జంగా రాఘవరెడ్డి, కాసుల బాల్‌రాజ్, బెల్లయ్యనాయక్ వంటి 25 మంది నేతలు ఆయా నియోజక వర్గాల్లో తిరుగుబాటు అభ్యర్థులుగా బరిలోకి దిగారు. మరోవైపు డిపాజిట్లు కూడా రాని పాతబస్తీ సీట్లను అంటగట్టడంతో బీసీ నేతలు అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. కాగా, పోటీ చేసేందుకు బీజేపీ నేతలు జంకుతున్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్‌రెడ్డి, డీకే అరుణ, జితేందర్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రావు లాంటి ముఖ్యనేతలంతా పోటీకి నిరాకరించారు. ప్రధాని మోదీ రెండు సభలు నిర్వహించినా స్పందన లేకపోవడంతో కమలం పూర్తిగా డీలా పడిపోయింది.

### కాంగ్రెస్‌కు ఆదిలోనే హంసపాదు

మరోవైపు కాంగ్రెస్ పార్టీకి ఆదిలోనే హంసపాదు ఎదురైంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీలను అమలు చేస్తున్నదంటూ ఆ పార్టీ ప్రచారం చేయగా.. గ్యారెంటీల అమలులో అక్కడి ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ తెరపైకి తీసుకొచ్చింది. మరోవైపు వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తున్న తెలంగాణకు వచ్చి.. తమ రాష్ట్రంలో 5 గంటల విద్యుత్తు మాత్రమే ఇస్తున్నట్టు పేర్కొన్న కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సెల్ఫ్‌గోల్ చేసుకున్నారు. కర్ణాటకలో విఫలమైన కాంగ్రెస్.. తెలంగాణలో ఏ విధంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ప్రజలు ఆ పార్టీ నేతలను నిలదీస్తున్నారు.

## గ్రీన్ కవర్.. తెలంగాణ బెటర్






### అంతర్జాతీయ కంపెనీల క్యూ

అంతర్జాతీయ స్థాయి కంపెనీలు అడుగిడటంతో హైదరాబాద్ రూపురేఖలే మారిపోయాయి. తెలంగాణ రాకముందు గ్లోబల్‌స్థాయి పరిశ్రమలు నగరంలో ఉన్నప్పటికీ ప్రత్యేక రాష్ట్రం తర్వాతనే అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక పెద్దపెద్ద కంపెనీలు వచ్చాయి. పెట్టుబడిదారులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా భారీ పరిశ్రమలు, అత్యంత సాంకేతిక నైపుణ్యంతో కూడిన కంపెనీలు క్యూ కట్టాయి. వేలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడంతో పాటు ఎంతో మంది యువత పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. నిరంతర విద్యుత్, నీటి సౌకర్యం, రవాణా తదితర మౌలిక వసతులతో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నది.

- గడ్డికొప్పుల రవి కిశోర్,
బండ్లగూడ జాగీర్

మహా నగరి



### యువతకు ఉజ్వల భవిష్యత్తు


నగరంలో యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉన్నది. ఉపాధి కోసం హైదరాబాద్‌కు ఇతర రాష్ట్రాల నుంచి ఎంతో మంది వస్తున్నారు. రోజువారీ కూలీ నుంచి ఐటీ ఉద్యోగి వరకు ప్రతి ఒక్కరినీ అక్కున చేర్చుకున్నది భాగ్యనగరం. నేను ఒక పల్లెటూరు నుంచి వచ్చి టీ దుకాణం పెట్టుకుని కుటుంబంతో సంతోషంగా జీవిస్తున్నాను. రోడ్లు, పార్కులు, రవాణా, తాగునీరు ఇలా అన్ని మౌలిక వసతులు కల్పించింది ప్రభుత్వం. పెద్ద పెద్ద కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెడుతుండటంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయి. 60 ఏండ్లలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలో 10 ఏండ్లలో జరిగిందనడంలో ఎలాంటి సందేహం లేదు.

- వల్లూరు రామచంద్రం,
బాలాజీనగర్, మేడ్చల్

### సోషల్ యాంగిల్




**చేతికోటేస్తే..**
రైతులకు 'క్రాప్' హాలిడే,
పరిశ్రమలకు 'పవర్' హాలిడే,
కరప్షన్‌కు 'లాంగ్' జాలీడే..



విజ్ఞతతో ఓటెయ్యాలె..
కాంగ్రెస్‌కు చేయియ్యాలె
కమలాన్ని తరిమెయ్యాలె
ఎర్ర జెండాలను ఎత్తెయ్యాలె
కారుకు జై కొట్టాలె
సంక్షేమాన్ని సాగించాలె
ప్రగతికి పట్టం కట్టాలె..



అలవిగాని హామీలు.. చేతగాని మాటలు
ఎల్లవెట్టే హామీలుగావవి
కాళ్లకడ్డంవెట్టే కట్టెలయ్యి..
ముంగటవడని ముచ్చట్లయ్యి..
కాంగిరేసుకు ఓటు.. తెలంగాణకు చేటు

- సురేందర్ బండారు





### మనసుకు హాయి.. లేక్ ఫ్రంట్ పార్కు

హైదరాబాద్ ప్రజలకు ఆహ్లాదం.. ఆనందం పంచేలా ప్రభుత్వం నగరంలో అనేక పార్కులను నిర్మించింది. హుస్సేన్ సాగర్ తీరంలో 10 ఎకరాల విస్తీర్ణం, రూ.26 కోట్లతో అత్యాధునిక హంగులు, అద్భుత డిజైన్‌లతో ఏర్పాటు చేసిన లేక్ ఫ్రంట్ పార్కు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నది. అండర్‌పాస్ ఎలివేటెడ్ వాక్ వేస్, వాటర్ చానల్ డెక్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. పచ్చదనం కోసం 40 రకాల మొక్కలు పెంచుతున్నారు.

# సొంతింటి కల సాకారం

## మినీ ఇండియా.. పటాన్‌చెరు నియోజకవర్గం

*మినీ ఇండియాగా పేర్కొనే పటాన్‌చెరుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి బతుకుదెరువుకోసం వేలాది మంది కార్మికులు వలస వస్తున్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తొమ్మిదిన్నరేండ్లలో రూ.9 వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజ్ పార్క్ ఏర్పాటైంది. తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్, నాగులపల్లి, కొల్లూర్‌లలో ఐటీ, సంస్థలు వచ్చాయి. కొల్లూర్‌లో రూ.1,432 కోట్లతో నిర్మిస్తున్న 15,600 డబుల్ బెడ్‌రూం ఇండ్లు చరిత్రకెక్కనున్నాయి.*

*పటాన్‌చెరు నియోజకవర్గం 2009లో ఏర్పాటయ్యింది. 2014, 2018లో జరిగిన ఎన్నికల్లో గులాబీ జెండా రెపరెపలాడింది. ఓటమి తెలియని పార్టీగా బీఆర్ఎస్ ఆవిర్భవించింది. ఈ రెండు ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గూడెం మహిపాల్‌రెడ్డి జయకేతనం ఎగురవేసి, హ్యాట్రిక్‌యే లక్ష్యంగా పనిచేస్తున్నారు.*

... అబ్దుల్ అశ్వక్

ఫీల్డ్ వ్యూ: పటాన్‌చెరు

కేవలం పదేండ్ల కాలంలో రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయి. ప్రతి గ్రామానికీ కనెక్టివిటీ రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించారు. రామచంద్రాపురం, పటాన్‌చెరు, అమీన్‌పూర్, జిన్నారం మండలాల మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు కావడంతో ఈ ప్రాంతం దశ మారింది. అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం, పరిశ్రమల్లో నిరంతరం ఉపాధి లభిస్తుండటం, సూపర్ స్పెషాలిటీ దవాఖాన వస్తుండటం, సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి.

**రిజర్వాయర్ల నిర్మాణం**

తాగునీటి సమస్యకు చెక్ పెట్టేందుకు ఇప్పటికే బీరంగూడ గుట్టపై రెండు రిజర్వాయర్లు నిర్మించారు. అమీన్‌పూర్ పరిధిలో 10 లక్షల లీటర్ల నీరు నిల్వ సామర్థ్యం కలిగిన మరో రెండు రిజర్వాయర్లు నిర్మాణంలో ఉన్నాయి. రూ.30 కోట్ల అంచనాతో ఒక్కో రిజర్వాయర్ పనులు జరుగుతున్నాయి. బొల్లారంలో 25 లక్షల లీటర్ల నిల్వ సామర్థ్యంతో చేపట్టిన రిజర్వాయర్ నిర్మాణంలో ఉన్నది.

**ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమల రాక**

నియోజకవర్గంలో ఇప్పటికే పటాన్‌చెరు, పాశమైలారం, బొల్లారం, ఖాజీపల్లి, గడ్డపోతారం, రుద్రారం, గండిగూడల్లో పారిశ్రామికవాడలు ఉన్నాయి. వీటితో పాటు ఇప్పుడు అమీన్‌పూర్ మండలం.. సుల్తాన్‌పూర్‌లో మెడికల్ డివైజ్ పార్క్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 241.52 ఎకరాల్లో ఏర్పాటైన ఈ పార్క్‌లో 92 యూనిట్లకుగాను ఇప్పటికే 69 యూనిట్లు అనుమతులు పొందాయి. ఇక్కడ రూ.744 కోట్ల పెట్టుబడులతో పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెడుతున్నారు. వీటి ద్వారా 6,458 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నది. జిన్నారం మండలం.. శివనగర్‌లో ఎల్ఈడీ పార్క్‌ను 66.67 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. 26 పరిశ్రమలు అనుమతి పొందాయి. రూ.328 కోట్లతో పరిశ్రమలను స్థాపించనున్నారు. శివనగర్‌లోని జనరల్ పార్క్‌లో 47 ఎకరాలను కేటాయించారు. రూ.129 కోట్ల పెట్టుబడులు రానున్నాయి.

**ఉపాధి గ్యారంటీ..**

తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్, నాగులపల్లి, కొల్లూర్‌లలో ఐటీ, అంతర్జాతీయ సంస్థలు వచ్చాయి. పటాన్‌చెరు, బొల్లారం, పాశమైలారం పాత పారిశ్రామికవాడల్లో మూతపడిన పరిశ్రమలను టేకోవర్ చేసి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నారు. ఏ పారిశ్రామికవాడలో చూసినా మూడు షిఫ్టులు కొనసాగుతున్నాయి. పారిశ్రామిక కాలుష్యాన్ని నిలువరించేందుకు కామన్ ఇఫ్లూయెంట్ ప్లాంట్‌ను పాశమైలారం ఐడీఏలో నిర్మిస్తున్నారు.

### కొల్లూర్ డబుల్ బెడ్‌రూం ఇండ్లు

నియోజకవర్గంలోని కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు పేదలకు వరంగా మారాయి. రూ.1,432 కోట్లతో 15,600 డబుల్ బెడ్‌రూం ఇండ్లను 117 బ్లాక్‌లు, ప్రతి బ్లాక్‌లో లిఫ్టులతో పాటు ఏ ప్లస్ 11 అంతస్తుల చొప్పున నిర్మించింది. 124 ఎకరాల భూమిలో ఇండ్ల నిర్మాణం చేపట్టింది. జీహెచ్ఎంసీ పరిధిలో నివసిస్తున్న నిరుపేదల్లో అర్హులకు ఈ ఇండ్లను అందజేస్తారు. వీటితో పాటు మూడు డివిజన్ల ప్రజల కోసం ఆయా ప్రాంతాల్లో రూ.2,439 కోట్లతో చేపట్టిన ఇండ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయి. వీటిలో పూర్తయిన 1,460 ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు ఇప్పటికే అందజేశారు.





